బాలకేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణం లోని బాల కేంద్రంను,ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలను కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలకేంద్రంలో బాల బాలికలకు నిర్వహిస్తున్న కోర్స్‌ల శిక్షణపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాల కేంద్రంలో డ్రాయింగ్‌లో శిక్షణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఇంకా క్లాసికల్ నృత్యం, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ కోర్స్‌ల నిర్వహణ కు యువజన, సాంస్కృతిక, పర్యాటక శాఖ నుంచి అనుమతి,అధ్యాపకుల నియామకం కు అనుమతి రావలసి ఉందని వారు తెలిపారు. పక్కనే ఉన్న ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.. కళాశాలలో నాద స్వరం, డోలు కోర్స్ లలో 65 మంది శిక్షణ పొందు తున్నట్లు కలెక్టర్ కు అధ్యాపకులు తెలిపారు. గాత్రం, వయొలిన్,మృదంగం కోర్స్‌ల శిక్షణ కు చాలా మంది అడుగుతున్నారని తెలిపారు. సంగీత, నృత్య కళాశాల లో ఔట్ సోర్సింగ్ లో పని చేస్తున్న ఇద్దరు అధ్యాపకులు,3 సిబ్బందికి రెండు సంవత్సరాలుగా జీతం పెండింగ్ లో ఉందని కలెక్టర్‌కు వారు వినతి పత్రం అందచేశారు. కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీ.అర్. ఓ ప్రవీణ్ కుమార్, కె.జి.బి.వి AMO దుంకుడు శ్రీనివాస్, బాల కేంద్రం డ్రాయింగ్ అధ్యాపకులు రాజేష్ ఖన్నా, ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల డోలు శిక్షకులు నాగార్జున, నాదస్వరం శిక్షకులు పాండు పాల్గొన్నారు.

ఆలయ అర్చకుడిపై దాడి హేయమైన చర్య

- దుండగులను కఠినంగా శిక్షించాలి
- నేడు చలో చిలుకూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- జిల్లా ధూప, దీప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి జరిగిన హేయమైన చర్య అని ఉమ్మడి జిల్లా ధూప, దీప నైవేద్య అర్చకసంఘం అధ్యక్షులు జీ.రవికుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు జం గం మహేష్, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అర్చకులపై వరుసగా దాడులు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చ కుడిగా రంగరాజన్, ఆయన కుటుంబంఎంతో సేవలు అందిస్తున్నదని అన్నారు. ఆయనపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించి, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్చకుల పై వరుసగా జరుగుతున్న దాడులకు నిరసనగా , అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర దూప, దీప నైవేద్య అర్చక సంఘం పిలుపుమేరకు నేడు బుధవారం చలో చిలుకూరు బాలాజీ ఆలయం కార్యక్రమం నిర్వహించి సంఘం తరపున సంఘీభావం తెలుపుతామని అన్నారు. జిల్లాలోని ధూప దీప నైవేద్య అర్చకులు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చిలుకూరు బాలాజీ దేవాలయానికి తరలిరావాలని వారు కోరారు.

పంచాయతీ ఎన్నికలపై అధికారులకు శిక్షణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జెడ్పీటీసీ., ఎంపీటీసీ, గ్రామ పంచా యతీ ఎన్నికలకు మాస్టర్ ట్రైనర్‌లుగా నియమించిన వారు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ నిబంధనలపై అవగా హన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు మండల స్థాయి ట్రైనర్ లకు జడ్.పీ.టీ.సి,ఎంపీటీసీ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జెడ్పీటీసీ., ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను, అర్. ఓ., ఏ.అర్. ఓ లను నియమించినట్లు, అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను,స్టేజ్ 1 అర్. ఓ, ఏ.అర్. ఓ,స్టేజ్ 2 అర్. ఓ లను నియమించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లు జెడ్పీటీసీ., ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ నిర్వహించాలని అన్నారు.శిక్షణలో సందే హాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు, హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పీ.సీ. ఈ. ఓ వెంకట రెడ్డి, డీ. ఈ. ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


14,15 తేదీలలో"
మన మహబూబ్‌నగర్ మహానగర మహోత్సవం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఈ నెల 14,15 తేదీల్లో మన మహబూబ్‌నగర్ మహానగరోత్సవం పట్టణం లోని శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డితో కలిసి శిల్పారామంను సందర్శించారు. ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించనున్న మన మహబూబ్ నగర్. మహా నగరోత్సవం ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులతో చర్చించారు. వేదిక,స్టాల్‌ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్ లు,ఫుడ్ స్టాల్ లు,సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు ఎంట్రీ ఉచితమని, మహబూబ్ నగర్ పట్టణం లోని పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాలనీలో రోడ్డు సౌకర్యంకు గ్రావెల్ రోడ్డు



నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రంలో ఎస్ ఎస్ కాలనీ వాసుల కోరిక మేరకు నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ పర్య వేక్షణలో భాగంగా గుంతలుగా ఉన్న రోడ్డు మార్గంలో మొరం పోసి (గ్రావెల్) రోడ్డుకు మరమ్మతులు చేయించి వాహనాలు సీదాగా పోవడానికి గ్రావెల్ రోడ్డు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏ కాలనీలలో అసౌకర్యాలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నవాబుపేట మండల వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ పుట్టి మహేష్,ఆఫీసు ఇంచార్జ్ నాగలింగం,ట్రస్టు ప్రచార కార్యదర్శి మల్లెపాగ నరేష్, టీఆర్ఎస్ మండల నాయకులు బంక నర్సింలు టీఆర్ఎస్ మండల నాయకులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీటీసీ స్థానాలలో.. అభ్యంతరాలుంటే తెలియజేయండి'



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల ఎంపీటీసీ స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యంత రాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని మంగళవారం సూపరింటెండెంట్ గోవింద రెడ్డి కార్యాలయ నోటీసు బోర్డుపై ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి పత్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామ పంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపీటీసీ స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతి పాదనతో 15 ఎంపీటీసీ స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరుగు తుందని తెలిపారు. ఎలాంటి అభ్యంత రాలు ఉన్నా 13వ తేదీ వరకు సంబంధించిన అభ్యంతరాలు తీసుకుంటామని తెలిపారు. గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి నవాబ్ పేట మండలంలో విలీనం చేసిన 12గ్రామ పంచాయతీలను తిరిగి చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు సంబం ధించిన 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్ మండలంలో కలపడం జరిగిందని సూచించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన ఆహారాన్ని కేవలం 5 రూపాయలకే భోజనం అందజేయడం జరుగుతుందని , భోజనం తయారు చేయడానికి రూ.28లు ఖర్చు అవు తుందని, మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి రూ.23లను మహిళా సంఘాల సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మంచి భోజనాన్ని ఆసుపత్రి కి వచ్చే రోగులకు, వారి సహాయకులు ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్ర ధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు..

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐడీబీఐ బ్యాంకు ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం, బొక్కలోని పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అందించిన డ్యుయల్ డెస్క్ బెంచీలు, కుర్చీలు, ర్యాకులు కంప్యూటర్‌ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉంటారని, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యా యులు మంచి శిక్షణ పొంది పరీక్షలు రాసి ఉద్యోగం సంపాదించిన వారని మీ పైన అధిక శ్రద్ధ చూపించి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని ఆయన విద్యార్థు లకు తెలిపారు. గ్రామం లోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు కృషి చేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. పలువురు విద్యార్థులతో ఆయన మాట్లాడారు. మంచిగా చదువుకోవాలని చెప్పారు. ఐడీబీఐ బ్యాం కు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంకు మేనేజర్‌రాజ వర్ధన్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చెన్నకిష్టయ్య, ఎంఈఓ కృష్ణయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గోవింద్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, మాధవ రెడ్డి, పోతన్‌పల్లి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భరత్ కుమార్ రెడ్డి, ఎస్.నరేందర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, రాజు గౌడ్, ప్రసాద్ ముదిరాజ్ , రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- డాక్టర్ పిడమర్తి రవి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎస్సీ వర్గీకరణ కోసం అలు పెరగని పోరాటం చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ,మాదిగ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వమే ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి డిమాండ్ చేశారు . మంగళవారం జిల్లా కేంద్రంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొర్ర సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ నిర్వహించిన కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దలకు పైగా జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసి పోరాటం చేసిన మాదిగ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వం చేయూత కల్పించాలని అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ వర్గీ కరణ అమలుపరిచిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని ఇంతటి మహత్తరమైన కార్యక్రమం చేసిన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజం అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపరిచిన క్యాబినెట్ ,శాసనసభ్యులు శాసన మండల సభ్యులు అందరికీ మాదిగ చేసిన కృతజ్ఞతలు తెలిపారు ఇంత చరిత్ర త్రిముకమైన ఈ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంట మాదిగలు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ లభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కచ్చితంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. ఈనెల చివరి వారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మాదిగ కృతజ్ఞత సభకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల అందరి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్లెపోగు ప్రవీణ్ కుమార్ మాదిగ జేఏసీ నాయకులు గడ్డమీద గోపాలకృష్ణ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు యదన్న రాష్ట్ర కార్యదర్శి దండు దేవన్న జిల్లా విద్యార్థి అధ్యక్షులు శ్రీనివాస్ లు యావత అధ్యక్షులు కొత్త పలి కృష్ణ ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు రాయకండి రాందాస్ సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ తెలంగాణ దళిత రెండు రాష్ట్ర అధ్యక్షులు ప్రజలకూర బాలరాజు మహనీయుల శోభయాత్ర జిల్లా అధ్యక్షులు పాత్తూరు రమేష్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కృష్ణ, దినేష్ ఎర్రమళ్ళ మొగులయ్య కావలి కృష్ణ రంగస్వామి రవి చెన్నయ్య రాజారామ్ అరుణ్ వెంకట్రాములు జయశంకర్ రమేష్ యాదగిరి శంకర్ గోపాల్ చిన్న పాల్గొన్నారు.

అభిమన్యురెడ్డి ఆదర్శం

- ఆయన స్ఫూర్తితోనే..విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశా..
- అభిమన్యు యువసేన నాయకుడు తోపు శీను..

నవతెలంగాణ - రాజాపూర్

బీఆర్ఎస్ జడ్చర్ల నియోజకవర్గ యువనేత, సేవా తత్పరుడు చించోడు అభిమన్యు రెడ్డి తనకు ఆదర్శమని... ఆయన చేసే సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని మంగళవారం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులకు రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అభిమన్యు రెడ్డి యువసేన నాయకుడు తోపు శీను పరీక్షా ప్యాడ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా.. తోపు శ్రీను మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువులో ముందుకు రావాలని, విద్యార్థులు మంచి చదువులు చదివి ప్రతిభ కనబరుస్తూ శ్రద్ధతో పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేయడం పట్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు యువనేత అభిమన్యు రెడ్డికి.. తోపు శ్రీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన రాజాపూర్ మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, నాయకులు లింగం, నజీమ్ బేగ్, హరికృష్ణ గౌడ్, సురేష్, వెంకట్ రాథోడ్, అన్వర్ బేగ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష



నవతెలంగాణ - హన్వాడ

మండలం లో ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో ముగ్గురు వక్తులను 2వ మేజిస్ట్రేట్ ముందు నేడు హాజరు పరిచ్చినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు . హన్వాడ గ్రామానికి చెందిన కొన గంటి దత్తత్రేయకు మూడు రోజులు జైలు శిక్ష, రూ.2000ల జరిమానా, బుద్దారం గ్రామానికి చెందిన నాయిని రామాం జనేయులుకు రెండు రోజులు జైలు శిక్ష , రూ.3000వేల జరిమాన, కుల్కచర్ల గ్రామానికి చెందిన డీ ప్రశాంత్ ఒక రోజు జైలు శిక్ష , రూ. 2000వేలు జరి మానా విధించినట్లు తెలిపారు వాహనలను నడిపే వ్యక్తులు తాగి వాహనాలు నడుపారాడని ఎస్ఐ సూచించారు.

అంతర్జాతీయ మాస్టర్ అవార్డ్

నవతెలంగాణ - బాలానగర్

అంధ్రప్రదేశ్ లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలు, ఈనెల 6.7.8.9. తేదీలలో జరిగిన కరాటా పోటీలలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దేశోజ వీణ బహుమతులు అందు కున్నారు. జరుగుతున్న, విశాఖపట్నం వైజాక్రాజీవ్ రాజీవ్ గాంధీ స్టేడి యంలో గాంధీ పోర్ట్ స్టేడియంలో, మంగళవారం వరల్డ్ కరాటే పెడరేషన్ మాస్టర్ సినీ హీరో సుమన్ తల్వార్ చేతులు మీదుగా అవార్డు అందు కుంటున్న దేశోజు వీణన్యూపవర్ షాటోకాన్ కరాటే స్పెషల్ లేడి కరాటే మాస్టర్ కరాటే మాస్టర్ రవికుమార్‌కు సుమన్ బహుమతులు ప్రధానం చేశారు.

జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ..
పరీక్ష ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జనవరి 22వ తేదీ నుండి 29 వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు ఈ ఫలితాలలో రేవంత్ రెడ్డి 97.27 పర్సంటైల్. నవనీత్ గౌడ్ 90 పర్సంటైల్ సాధించారు వీరితోపాటు నవీన్, అశ్విని, రామ్ చరణ్, జునేత్, ఓంకార్, ఆర్తి , సురేష్ నాయక్ ,కస్తూరి, శివ, ప్రభాస్, గోవింద్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్ కు ఎంపికైనారు వీరిని మంగళవారం కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్ తో పాటు జేఈఈ జాతీయస్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇదేవిధంగా కష్టపడుతూ ఏప్రిల్ నెలలో జరిగే రెండవ విడతలో కూడా అత్యుత్తమ పర్సంటైల్ సాధించి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, షాకీర్, యాకూబ్, సందీప్, గోవింద రాజులు ,రామ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ శిబిరం



నవతెలంగాణ - జడ్చర్ల

డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళా శాల, జడ్చర్ల, సూక్ష్మజీవ శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డీ నర్మద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగ విద్యార్థులు కళాశాలలోని విద్యార్థులకు, అధ్యాపకులకు బ్లడ్ గ్రూప్, హీమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు తమ యొక్క బ్లడ్ గ్రూప్ ని తెలుసుకోవడం, హిమోగ్లోబిన్ శాతం తెలుసుకోవడం వల్ల రక్తహీనత సమస్యలు ఉంటే దానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయో గపడుతుందని సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా.ఏ.మాధురి తెలిపారు. ఈ కార్యక్ర మం ద్వారా 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు లబ్ధిపొందారన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో దాదాపు 30శాతం మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం రక్తహీనతను తగ్గించుకోవడానికి కావలసిన పోషకాహార నియమాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బీ. సదాశివయ్య, ఎల్. ప్రవీణ్ కుమార్ ,. అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

గ్రామాలలో అభివృద్ధి పనులు ముమ్మరం



నవతెలంగాణ - బాలానగర్.

స్థానిక సంస్థ ఎన్నికలు రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఎస్సీ సబ్ ప్లాన్ తో గ్రామాలలో సీసీరోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీలలో ఎస్సీ సబ్ ప్లాన్ తో ఎస్సీ కాలనీలలో సీసీరోడ్డు పనులు జరుగుతున్నాయి. బాలానగర్ మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రిజర్వేషన్ ఖరారు కాకముందే అభివృద్ధి జరుగుతున్న పనులను చూసి ప్రజలు ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధి పనులు చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఎస్సీ, బీసీ వాడలలో సీసీరోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శులు కారోబార్లు పనులు పర్యవేక్షణలో జరుపుతున్నారు. సర్పంచి ఎన్నికలు రిజర్వేషన్ కాకముందే సర్పంచ్ స్థానాలలో ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ కాంట్రాక్టర్లు అభివృద్ధి పను లను చేయిస్తున్నారు ఎన్నికల దగ్గర పడుతున్న దృష్ట్యా రోడ్లు వేయిస్తున్నారు. ఓట్ల కోసమని ప్రజలు అనుకుంటున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | www.navatelangana.com

రాజకీయాలకతీతంగా.. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

• సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తిలో కొన్ని సంవత్సరాలుగా నివసించే నిరుపేదలైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు రాజకీయాలకు అతీతంగా సర్వే చేసి నిజమైన నిరుపేదలకు దక్కే విధంగా చూడాలని సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్హులను సర్వే చేసి డిప్ సిస్టంగా అని చెప్పి కొందరికి మాత్రమే డబల్ బెడ్ రూమ్లు ఇచ్చారని విమర్శించారు. మిగతా వారందరికీ నేటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. ఇప్పుడు ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అప్లికేషన్లు తీసుకొని, అందులో కొందరిని మాత్రమే అర్హులుగా పేర్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మిగతా చాలా మంది నిరుపేదలు ఉన్నారని, వారందరికీ సర్వే చేసి న్యాయం చేసేలా చూడాలని కోరారు. ప్లాట్ ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద రూ.10లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. గతంలో మున్సిపాలిటీలో పనిచేసిన కొందరు అవినీతిపరులు ఇంటి టాక్స్‌ల పేరుతో నల్లా బిల్లుల పేరుతో బిల్లులు ఇచ్చారన్నారు. కానీ అవి ఆన్‌లైన్‌లో నమోదు కానందున లబ్ధిదారులు మళ్లీ కట్టాలని మున్సిపల్ వారు ఒత్తిడి చేస్తున్నందున బాధ్యుల దగ్గర ఉండే రసీదుల ను చూసి ఆ రషీద్ డబ్బులు పోగా, మిగతా డబ్బులు మాత్రం మున్సిపాలిటీ కట్టించుకునేలా చూడాలన్నారు. రోడ్డు వెడల్పులో మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేసి ప్రజలకు అనుగుణంగా ఉండేలా చూడాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు జి.బాలస్వామి, గంధం గట్టయ్య, ఎల్.బీసన్న, సీనియర్ నాయకులు సుక్క పెంటన్న, ఐద్వా సంఘం అధ్యక్షురాలు సాయిలీల, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించాలి

• నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ అధికారులు



నవతెలంగాణ - వనపర్తి

ఇంటర్నెట్ ను సురక్షితంగా వినియోగించడంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వనపర్తి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సిబ్బంది తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ సేఫర్ ఇంటర్నెట్ డే సందర్భంగా ఐడీఓసీలోని ఎన్ఐసి హాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రక్షిత ఇంటర్నెట్ పై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ ఫ్రాడ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సమావేశంలో ఎన్ఐసీ సిబ్బంది మురళీకృష్ణ, సంధ్యా రాణి, శ్రావణ్ కుమార్, ఈడీఎం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా ధ్యానం రక్షణ కవచం



నవతెలంగాణ - వీపనగండ్ల

తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఇలాంటి ప్రమాదకర జబ్బులు దరిచేరకుండా ధ్యానం రక్షణ కవచం అవుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా అంజనేయ రెడ్డి జన ప్రచారకర్త బాలకృష్ణారెడ్డి అన్నారు మండల పరిధిలోని సంగినేనిపల్లి, పెంట్లవెల్లి మండలంలోని సింగవరం, గోపులాపూర్ గ్రామాలలో ప్రజలకు ధ్యానం గురించి అవనగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసులోనే ప్రమాదంగా పరిణమిస్తున్న గుండె జబ్బులు, బీపీ, షుగర్ వ్యాధులు రాకుండా ధ్యానాన్ని ఆశ్రయించాలన్నారు.ధాన్యం కలిగే లాభాలను వివరించారు నీటితో శరీరాన్ని మాత్రమే శుద్ధి చేయగలుగుతామన్నారు. ధ్యానం చేస్తే శరీర శుద్ధి మనో శుద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండం శైలజ, రాజేశ్వరి, సుభద్ర, జ్ఞానేశ్వరి, మల్లేశ్వర్ రెడ్డి, వెంకటలక్ష్మి కృష్ణ, మదిలేటి, బాలమ్మ, సవరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ టు ఓటర్ జాబితాను ఆవిష్కరణ



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సంబంధించిన డ్రాఫ్ట్ జాబితాను ఎంపీడీవో శ్రీనివాసరావు ఆవిష్కరించి నోటీసు బోర్డుపై అంటించారు. మండలంలో 14 గ్రామపంచాయతీలకు గాను 23,65 2 ఓట్లు ఉన్నాయని, పురుషులు 11,88 7 స్త్రీలు 11 ,76 4 ట్రాన్స్ జెండర్ ఒక్కరు ఉన్నారని అన్నారు. మండలంలో 39 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు కంప్యూటర్ ఆపరేటర్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి లు వహీద్, రాజు నాయక్ ,స్వాతి కార్యాలయ సిబ్బంది కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రాజావళి ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఈనెల 14 నుంచి మూడు రోజుల పాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414వ ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్‌ను రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్, దర్గా కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తేదీ శుక్రవారం రాత్రి వేండి దర్గాతో గంధోత్సవం, 15వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి, 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్ నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా రాజా వలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, సాక్షి రఫీ, రఫీయొద్దీన్, అబ్దుల్, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్ఫక్, అక్షర టెక్నో స్కూల్ నాగేష్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, సింగంపేట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండల ఎస్సీ పెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - పెబ్బేరు



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఎస్సీ పెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పసుపుల రామకృష్ణ ఆధ్వర్యంలో పెబ్బేరు మండల ఎస్సీ పెడరేషన్ నూతన కమిటీ కన్వీనర్‌గా గుడిసె వేణు(తోమాల పల్లె)ని, మండల కో-కన్వీనర్‌గా ఎనుముల గంగాధర్ (పాతపల్లి)ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పెడరేషన్ రాష్ట్ర కన్వినర్ పసుపుల రామకృష్ణ, ఎస్సీ ఫెడరేషన్ జిల్లా కన్వినర్ బి.రమేష్, శ్రీ రంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వినర్ జె.పర్వతాలు, ఎస్సీ పెడరేషన్ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ జె.ఆశన్న, శ్రీ రంగాపూర్ పట్టణ ఎస్సీ పెడరేషన్ కోశాధికారి జె.రాముడు, శ్రీ రంగాపూర్‌మండల ఎస్సీ ఫెడరేషన్ యూత్ కన్వినర్ జె.వంశీ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కె.రవి కుమార్, పట్టణ ట్రెజరర్ నాగరాజు, ఎస్సీ పెడరేషన్ సభ్యులు జె.సురేష్, పెబ్బేరు మండల ఎస్సీ పెడరేషన్ సభ్యులు ఎనుముల సాయి కుమార్, సాయి, వినోద్, సాయికుమార్, నరేష్, వీరేష్ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేసేవారిపై కఠిన చర్యలు

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 12 ఇసుక రీచ్‌లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుకను ఇంటివద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మన ఇసుక వాహనం ద్వారా కాకుండా రీచ్‌ల నుంచి అక్రమంగా ఇసుక తరలించి జిల్లా ప్రజలకు, ఇతర జిల్లాలకు అధిక ధరకు అక్రమంగా రవాణా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రీచ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. తహసిల్దార్, ముగ్గురు పోలీస్ సిబ్బంది ఒక రెవెన్యూ సిబ్బందితో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రాత్రి, పగలు చూడకుండా రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి యజమానిపై కేస్ బుక్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో ఆకస్మిక తనిఖీ ఫోటోలు, సమాచారం ఎప్పటికప్పుడు పెట్టాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ద్వారా ఒక ట్రాక్టర్ పట్టుకుంటే రూ.500 టిప్పర్ పట్టుకుంటే రూ.



1,000 బహుమానంగా ఇస్తానని ప్రకటించారు. ప్రతి మన ఇసుక వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం పెట్టాలని, ఒక ట్రిప్ బుక్ చేసుకొని అంతకుమించి ఇసుక తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సైతం సీజ్ చేయాలన్నారు. పెబ్బేరు మండలం రామన్నపేట, వీపనగండ్ల మండలం తుమ్మ్యుంట రీచ్‌ల నుంచి ఎక్కువగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రతి రీచ్ వద్ద సీసీ కెమెరాలు, లైట్లు, ప్రచార ఫ్లెక్సీలు, పెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుక వ్యాపారంపై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయని, రెవెన్యూ అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి అక్రణ ఇసుక రవాణాను అరికట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మండల పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి జిల్లా రెవెన్యూ పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సీఐలు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరకే ఇసుక సరఫరా : కలెక్టర్

జిల్లాలో గృహ నిర్మాణాలు చేపడుతున్న ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరూ అధిక ధరతో అక్రమ ఇసుక కొనవద్దని, అక్రమ వ్యాపారులను ప్రోత్సహించవద్దని సూచించారు. http://tsmiv.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా తన ఫోన్ నెంబర్‌తో లాగిన్ అయి అవసరమైన మేరకు మన ఇసుక వాహనం ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. ఇసుక రీచ్ సమీప దూరాన్ని బట్టి రూ.1750 నుంచి గరిష్ఠంగా రూ.3,750 వరకు ఇసుక ఇంటివద్దకే డంప్ చేయడం జరుగుతుందన్నారు.మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుక్ చేసుకోవడం చాలా సులువని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కలక్టరేట్ హెల్ప్‌లైన్ సెంటర్‌కు ఫోన్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో అక్రమ ఇసుక వ్యాపారస్తులను ప్రోత్సహించవద్దని కోరారు. జిల్లా ప్రజల అవసరార్థం 12 రీచ్‌ల ద్వారా ఇసుకను మన ఇసుక వాహనం యాప్ ద్వారా సరఫరా చేస్తున్నామని అలాంటప్పుడు ఎక్కువ ధరకు అక్రమ ఇసుక ఎందుకు కొనుగోలు చేయాలని సూచించారు.

కంటిచూపు ఉన్నప్పుడే చదువుపై దృష్టి కేంద్రీకరించాలి : కలెక్టర్

విద్యార్థులకు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే చదువుపై చక్కగా దృష్టి కేంద్రీకరించగలరని, అందుకోసమే జిల్లాలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు చేపట్టినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలంటే, కంటి చూపు ఎంతో కీలకమని అన్నారు. కంటిచూపు సరిగా లేకపోతే చదువుపై దృష్టి కేంద్రీకరించక, పరీక్షల్లో రాణించలేక పోవడం జరుగుతుందన్నారు. అందుకే జిల్లాలోని 300 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 వేలకు పైగా మంది విద్యార్థులకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో దాదాపు 2వేల మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. అలా సమస్యలు గుర్తించిన వారిలో 946 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, బాలుర పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులున్నారు.



రోడ్ల ప్రతిపాదనను సిద్ధం చేయండి : కలెక్టర్

హైబ్రిడ్ యన్యూటి మోడల్ ప్రోగ్రాం(HAM) కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్డు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి రోడ్డు అభివృద్ధి కి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరిచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్వహణతో కూడిన రోడ్ల అభివృద్ధికి వనపర్తి జిల్లా నుంచి సైతం ప్రతిపాదనలు పంపాల్సి ఉన్నందున ప్రాముఖ్యానుసారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి కింద వనపర్తి కొత్తకోట రోడ్డు ను కొత్తకోట వరకు నాలుగు వరసల రోడ్డు, వనపర్తి నుంచి వయ బిజినేపల్లి మీదుగా జడ్చర్ల రోడ్డును నాలుగా వరసల



రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు, రాజనగరం నుంచి పెద్దమందడి ఉన్న రోడ్డు ను రెండు వరసల రొడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ నుండి మండలానికి బి.టి రోడ్డు అనుసంధానం లేని పెబ్బేరు మండలం రాంపూర్ నుంచి రామమ్మ పేట, కనిమెట్ట నుంచి పాత జంగమాయపల్లి వరకు 7.30 కి.మీ రోడ్డును బి.టి.గా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలకు ఉన్న రోడ్లను మరింత మెరుగు పరచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రంజిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య డీ. ఈ లు సీతారామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

• ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో ఎట్టి పరిస్తితులలో కూడా బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటు చేసుకోవద్దని ఆయన అధికారులకు ఆదేశించారు. బాధ్యులైనటువంటి తల్లిదండ్రులకు, బంధువులకు, పూజారుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలలో బాల్య వివాహాలకు సంబంధించినటువంటి జాబితాను తీసి విచారిం బాధ్యులపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలలో బాలల సంరక్షణ కమిటీ,మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ప్రతివారం ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు విసిపిసి కమిటీ సమావేశం నిర్వహించాలని ఆయన సూచించారు. అన్ని మతాలకు సంబంధించిన వివరాలు



జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని, బాల్య వివాహాలపై బాధ్యులైనటువంటి ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సమావేశంలో వారికి అవగాహన కల్పించాలని, చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాల్య వివాహాలు చేసేందుకు ప్రోత్సహించే టటువంటి వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు బాలల సంరక్షణకు 24గంటలు హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రజలకు 1098ను అందరికీ తెలిసే విధంగా అవగాహన కల్పించాలని, 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడే వారి పైన కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. వెబ్‌సైట్ ప్రక్రియ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవచ్చని, ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా భద్రత లభిస్తుందని, బయటి వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని అందుకు లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వర రావు, బీడబ్ల్యూఓ సుధారాణి, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, షీ టీమ్ ఎస్ఐ అంజద్, బీసీ ఆర్‌బిఎస్ఐ తిరుపతిరెడ్డి, డీసీపీఓ రాంబాబు, భరోసా కో-ఆర్డినేటర్ శిరీష, సఖి కేంద్రం, భరోసా కేంద్రం, డీసీపీ యూనిట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు మనోజ్ ఎంపిక



నవ తెలంగాణ - వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఫిజికల్ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీ పరీక్షల్లో వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి మనోజ్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యాడు. మనోజ్ డీసీఈబీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఎంఓ మహానంది, ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

పోలింగ్ బూత్‌ల జాబితా విడుదల



నవతెలంగాణ - ఆత్మకూరు

మండల కేంద్రంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ పోలింగ్ బూత్ కేంద్రాల జాబితాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోలింగ్ బూత్లపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 13వ తేదీలోపు తెలపాలని, అదేరోజు అన్ని పార్టీలతో అఖిల పార్టీల సమావేశం నిర్వహించబడునని, 14న జిల్లా కలెక్టర్ పోలింగ్ బూతుల సవరణ పూర్తి చేస్తారని, 15వ తేదీన తుది పోలింగ్ జాబితా విడుదల చేయను నట్టు ఎంపిటివో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి : అధ్యాపకుల వినతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంగళవారం కోరారు. మస్తిపురం, ఈర్లదిన్నె పాఠశాలలో, జిల్లా జూనియర్ కళాశాల అధికారి అంజయ్య, భాగ్యవర్ధన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన కళాశాల అధ్యాపకులు ఏ.కురుమూర్తి, ఇంగ్లీష్ ఆర్.బుచ్చయ్య, కెమిస్ట్రీ సతీష్ కుమార్, మ్యాథ్స్ మొదలగు అధ్యాపకులు పాఠశాలను కోరడం జరిగింది. ఆత్మకూర్ గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే మీకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తామంటూ కళాశాల అధ్యాపకుల బృందం అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది. మంగళవారం మస్తిపురం, ఈర్లదిన్నె జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి కోర్సులకు తెలుగు, ఆంగ్లం మధ్యమంలో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. ఒకేషనల్ కోర్సులు ఏఈటి, పోయే, సిటీ కోర్సులకు ఆంగ్ల మధ్యమంలో విద్యాబోధన ఉన్నాయని వివరించారు. ప్రవేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఉందని ప్రతి ఒక్కరూ ప్రైవేట్ కళాశాలలో చేరి తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోపకుండా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. ఈర్లదిన్నే పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సింగ్, మస్తిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటన్న మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి ప్రతి సంవత్సరము పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును బాటలను వేసుకుంటారని తెలిపారు. తాము కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు తమతో చదువుతున్న విద్యార్థులకు పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపక బృందం ఏ.కురుమూర్తి, ఆర్.బుచ్చయ్య, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థకంగా విగ్రహ ప్రతిష్టకు విరాళం

నవతెలంగాణ-మదనాపురం



మండంలోని కొన్నూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొన్నూరు శరత్ రెడ్డి కొత్తకోట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న శ్రీకృష్ణ విగ్ర హ ప్రతిష్ట కొరకు రూ.1, 51,116 మంగళవారం విరాళం అందజేశారు. కొత్తకోట మండలంలోని శ్రీకృష్ణ కమిటి సభ్యులు కలిసి ప్రముఖ పారిశ్రామికవేత్త శరత్‌రెడ్డిని కొన్నూరు గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్త కోట మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్టల వివరాలు శరత్ రెడ్డికి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన తన తండ్రి అనంత్ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థకంగా ముద్దనోలు గోత్ర వివరాలతో విరాళం అందించారు. అందరికి క్షేమాన్ని కోరి అండగా నిలుస్తున్న అనంత్ శరత్ రెడ్డికి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని శ్రీకృష్ణ కమిటీ సభ్యులు కోరారు.

రైతులను నిండా ముంచిన బీఆర్ఎస్ మహాదీక్ష విడ్డూరం

• వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్ననాయుడు

నవతెలంగాణ - వనపర్తి

రైతులను నిండా ముంచిన బీఆర్ఎస్ పార్టీ మహాదీక్ష చేపట్టడం విడ్డూరంగా ఉందని, రైతుల పక్షాన ధర్నా చేసే అర్హత బీఆర్ఎస్ కు లేదని కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్?వి దొంగ దీక్షలు అని మండ్ల దేవన్న నాయుడు అన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే కేటీఆర్ ధర్నాల పేరుతో షో



చేస్తున్నాడని విమర్శించారు. కేటీఆర్ తీరుపై రైతులతోపాటు రైతు కూలీలకు సైతం ప్రభుత్వం సాయం అందిస్తుంటే కేటీఆర్? జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. "గతంలో కేసీఆర్? ప్రతి రైతుకు యూరియా ఫ్రిగా ఇస్తానని, ఇవ్వలేదని, ఆ సందర్భంగా ఎందుకు ధర్నా చేయలేదని కేటీఆర్? ను ప్రశ్నించారు. గతంలో బీఆర్?ఎస్? రుణమాఫీ చేయకపోవడంతోనే కాంగ్రెస్? ప్రభుత్వంపై భారం పడిందన్నారు. కేటీఆర్?కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గత బీఆర్ఎస్ హాయంలో వనపర్తికి చెందిన ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రిగా ఉంటూ చేసిన అభివృద్ధి, ఏంటో జిల్లా రైతులకు తెలుసన్నారు. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ హయా లో ఎమ్మెల్యే మేఘారెడ్డి అవినీతి లేని పాలనను నియోజకవర్గంలో కొనసాగిస్తున్న విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గమనించాలన్నారు. బీ ఆర్ఎస్ ఏ ధర్నా చేసిన ప్రజలు నమ్మరు అని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం ఫిబ్రవరి 12, 2025 www.navatelangana.com

ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ఎక్కడికక్కడ కాలువలు తీసి పారేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని సాయిన్‌పల్లి శివారులోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మార్కండేయ పంప్ హౌస్‌ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పనులను పరిశీలించి మాట్లాడారు. కాలువల పనులు సకాలంలో పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెండు పంటలకు నీళ్లు అందించేలని నీటిపారుదల శాఖ ఇంజనీర్లను పార్థసారథి, శివరాంలను ఆదేశించారు. అలాగే పంప్ హౌస్ ద్వారా ఎర్రకుంట, ఊర చెరువులను నింపి ఆయకట్టు రైతులకు చుట్టూ ఉన్న పొలాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, అమృత్ రెడ్డి, తిరుపతయ్య, హరీశ్వర్ రెడ్డి. రాజేందర్ రెడ్డి, వీరేందర్, రాంచందర్ నాయక్, మోహన్ రెడ్డి, మలేష్ యాదవ్ ఉన్నారు.

జిల్లా హాస్టల్ వార్డెన్ల యునియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అచ్చంపేట

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ వార్డెన్ల యూనియన్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.రాములు, అసోసియేట్ అధ్యక్షులుగా జయశంకర్, అధ్యక్షులుగా రవితేజ, దీప, ప్రధాన కార్యదర్శిగా పాండు నాయక్, జాయింట్ సెక్రెటరీగా రామస్వామి, కురుమమ్మ కోశాధికారిగా శివయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామాంజనేయులు, పబ్లిక్ సెక్రెటరీగా విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చంద్రశేఖర్, రాధ ఎన్నుకున్నారు.

స్పెల్ బి విజేతలకు నగదు పురస్కారం

నవతెలంగాణ-తెలకపల్లి

మండలస్థాయి స్పెల్ బి (ఆంగ్ల పద జాల) పోటీలలో ప్రతిభ కనబరచి మండలస్థాయిలో ప్రథమ బహుమతులు సాధించిన మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలకు చెందిన శ్వేత, 4వ తరగతి, అనూహ్య, 5వ తరగతి అనే ఇద్దరు విద్యార్థులకు సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజమహేందర్ రెడ్డి నగదు పురస్కారాలతోపాటు విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవి, సునీల్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తండాను గ్రామ పంచాయతీగా గుర్తించాలి

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మండల పరిధిలోని గేమ్యా నాయక్ తండాను గ్రామపంచాయతీ చేయాలని తాండవాసులు ఎం.తారాసింగ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి గ్రామపంచాయతీ చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. నేటికీ గ్రామపంచాయతీ చెయ్యకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత 50ఏళ్ల నుంచి అభివృద్ధికి దూరంగా ఆమడ దూరంలో ఉన్న గేమ్యా నాయక్ తండాను గ్రామపంచాయతీ గుర్తించాలన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం స్పందించి తండాను గ్రామపంచాయతీ గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవాసులు ఎం.తిరుపతి నాయక్ సాయి, ప్రసాద్, బాలు నాయక్, సురేష్, తారు నాయక్ పాల్గొన్నారు.

కార్యదర్శిని బదిలీ చేయాలని వినతి

నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని ఎల్లికట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి సునీతను ఇక్కడి నుంచి బదిలీ చేసి, కొత్త గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎంపీడీఓ వెంకట్ రాములుకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ సర్పంచ్ లింగమయ్య తదితరులు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి భార్యభర్తలు అవడంతో, గ్రామం అభివృద్ధి కాలేదని, కార్యదర్శి చేసే ప్రతీ పని, ఆమె భర్త చేస్తున్న తీరు పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని యువకులు తెలిపారు. గ్రామంలో కార్యదర్శిగా 6ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న, గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, వెంటనే స్పందించి నూతన పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో భీమయ్య, కేశవులు, పాండు, తిరుపతయ్య, రవి, కృష్ణయ్య, రామకృష్ణ, వెంకటయ్య ఉన్నారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కృష్ణదేవను బీసీ నాయకులు, బీజేపీ యువ నాయకులు బొల్గం దివాకర్ గౌడ్, తిరుమణి అరవింద్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, అశోక్, తదితరులు పూల మాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరుకొండ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలతో మమేకమై ఉండాలని కోరారు.

కుక్కల దాడిలో లేగా దూడ మృతి

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని జప్తి సదగోడు గ్రామంలో కాళ్ళ లాలయ్య అనే రైతుకు చెందిన లేగ దూడను మంగళవారం వేట కుక్కలు దాడి చేసి చంపేశాయి. పొలంలో తల్లి వద్ద కట్టేసిన లేగా దూడపై వేట కుక్కలు దాడి చేసి పొట్ట పగలదీసి సగం వరకు తినేశాయి. ఉదయం రైతు పాలు పితకడానికి వచ్చి చూసి కన్నీటితో విలవిలాడిపోయాడు. గతంలో కూడా పలువురి రైతుల పొలంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. వీటిపై అధికారులు చర్యలు చేపట్టి వేట కుక్కల భారీ నుంచి రైతులకు విముక్తి కల్పించాలని వేడుకున్నాడు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత..

నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని ఎంపీ హెచ్ఎస్, ఊరుకొండపేట ఉన్నత పాఠశాలల్లో క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి మండలానికి గొప్ప పేరు తేవాలని కోరారు. పరీక్ష ప్యాడ్లను సమకూర్చిన క్లాస్‌మెంట్ క్లబ్ కల్వకుర్తి సభ్యులు రేవంత్‌కు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళీమోహన్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని బావాజీపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, పాఠశాల ఉపాధ్యాయులు అమరసింహా రెడ్డి, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ గౌడ్, ఉపాధ్యాయులు శివరామకృష్ణ గౌడ్ తదితరులున్నారు.

'బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలి'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

హై పాథోజెనిక్ ఇన్ఫ్లుఎంజా వైరస్ సోకడం వల్ల (బర్డ్ ఫ్లూ) వ్యాధి తెలుగు రాష్ట్రల్లో విజృంభిస్తున్నదని, దీని పట్ల మండల ప్రజలు జాగ్రత్త పడాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్లడ్ ఫ్లూ వ్యాధి మండలంలో ఉన్న పౌల్ట్రీ ఫారంల చుట్టు పక్కల నివాసిస్తున్న ప్రజల సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందు కోసం ప్రజలు అప్రమతంగా వుండాలిని సూచించారు. అలాగే పశువైద్యాధికా రులు బర్డ్ ఫ్లూ వైరస్ బారిన పడిన కోళ్లను ఫారం నుంచి వేరు చెయ్యడం గురించి ఫారం ఓనర్స్‌కి అవగాహన కల్పించాలని సూచించారు. కొన్ని రోజుల వరకు చికెన్ తినడం మానివేయాలని ఆయన కోరారు.

పద్మశాలి మహాసభ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-తెలకపల్లి

పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయం ప్రాంగణం లో పద్మశాలి శంఖారావం గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మాకం వెంకటేశ్వర్లు, కార్యదర్శి బోడ శ్రీనివా సులు, మాకం మోహన్, బోడ గణేష్, కర్నాటి బాలస్వామి, మాకం శ్రీనివాసులు, మాకం భాస్కర్, సామల నవీన్, మాకం మధుసూదన్, భాస తిరుపతయ్య, ఉప్ప ల శ్రీనివాస్, పున్న చంద్రమౌళి, మాకం రామచంద్రయ్య, మల్లేష్ ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



నవతెలంగాణ-తెలకపల్లి

రోగులకు నాణ్యమైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు నిరంతరం వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నామని నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలో నూతనంగా రూ.1 కోటి 56 లక్షలతో నిర్మిస్తున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన భవనం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, రోగులకు మెరుగయిన వైద్య ఆరోగ్య సౌకర్యాలు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతానికి వైద్య సిబ్బంది నిరంతరం కృషిచేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేయాలని మండల వైద్యాధికారులకు, సిబ్బందికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంధ్యా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మహాసంగ్రామం..

మన దుందుభి నది ఇసుక జాతర

- ఉదయించే సూర్యుని సాక్షిగా అక్రమ రవాణా
- ముఖ్యమంత్రి ఆదేశాలకు విలువిచ్చేనా
- మహా కుంభమేళను తలపిస్తున్నఇసుక ట్రాక్టర్ల బారులు
- కునుకు కరువైతున్న గ్రామాలకు దిక్కెవరు





నవతెలంగాణ-ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలంలో దుందుభి నది దగ్గర మహాసంగ్రామంగా దుందుభి నది ఇసుక జాతరగా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత వారం రోజుల క్రితం నవతెలంగాణ దినపత్రికల్లో వరుస కథనాలు రావడం వల్ల అధికారులు అప్రమత్తమై ఇసుక క్వారీల వద్ద బాటలకు గోతులు తీశారు. కానీ అది మూడు రోజుల ముచ్చటగా మిగిలింది అనడానికి మంగళవారం ఉదయించే సూర్యుని సాక్షిగా ఈ ట్రాక్టర్లే నిదర్శనం. ఇల్లీగల్ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. నియంత్రణ నిఘా వ్యవస్థ ఉప్పునుంతల మండలంలో కరువైందని చెప్పుకోవడానికి ఇదొక్క నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రోడ్లపై ట్రాక్టర్ల స్పీడు కారు స్పీడ్ కంటే వేగంగా వెళ్తున్న దిశను కనబరుస్తున్నారు. దాంతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్నీ నియంత్రించే అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళల్లో అక్రమానికి పాల్పడడం కాకుండా ఉదయం వేళల్లో పర్మిషన్స్ తీసుకొని పద్ధతిగా నడిపితే ప్రజా వ్యతిరేకం కాదని భావిస్తున్నారు. అధికార యంత్రాంగానికి విలువ ఇవ్వని ఇసుక మాఫియాపై కొరడా ఝుళిపించాల్సిన అధికారం అధికారులకు మాత్రమే ఉందనడంలో సందేహం లేదతున్నారు స్థానిక ప్రజలు. అధికారులు కూడా దీని దృష్టిలో ఉంచుకొని మెలగాలని ప్రజలు కోరుతున్నారు.

- ఇక్కడ 18 కిలోమీటర్లు మేర ట్రాక్టర్ల బారులు..

రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు కూడా దాదాపు మహా కుంభమేళా ట్రాఫిక్ ను తలపించేలా ఉన్నాయి. అక్కడ కిలోమీటర్ల మేర భక్తి కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లే ఇక్కడ భుక్తి కోసం పాటు పడుతున్న ఇసుక మాఫియా ట్రాక్టర్లు కూడా సుమారు 18 కిలోమీటర్ల మేర రోడ్లపై రాత్రి వేళల్లో వీరంగం సృష్టిస్తున్నాయి. మండలంలోని పెద్దాపూర్, మొలగర నుంచి అచ్చంపేట వరకు రోడ్డు గ్యాపు లేకుండా వెళ్తున్నాయి. ఓవర్ స్పీడ్‌కు ముఖ్య కారణం డ్రైవర్లకు ట్రిప్పుకు రూ.500 చొప్పున ఇవ్వడం వల్ల వారు ప్రాణాలను పణంగా పెట్టి ట్రాక్టర్ల ఓనర్లకు చాకిరి చేస్తున్నారు. దాంతో ఓవర్ స్పీడ్ అనేది వారికి కామన్ స్పీడ్‌గా మారింది. దాంతో వారి కుటుంబాలు ప్రమాదంలో పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయినా అవేవీ లెక్కచేయకుండా వారు రోడ్లపై రైరైమంటూ దూసుకెళ్తున్నారు. వారి ప్రాణాలకు కాకుండా వాహనదారులు, రోడ్లపై నడిచి వెళ్లే రైతులకు కూడా ప్రమాదమే అనే విషయాన్ని గమనించాలని పలువురు సూచిస్తున్నారు.

- అధికారులు హెచ్చరించినా వినకుండా ఇసుక తరలింపు..

సంబంధిత అధికారులు గత వారం రోజుల క్రితం అక్రమ ఇసుక రవాణా చేపడుతున్న ఇసుక మాఫియాను హెచ్చరించి దారులకు గోతులు తీశారు.అయిన వారి మాటలు లెక్కచేయకుండా మళ్లీ అదే తంతు కొనసాగుతుందంటే అధికారుల మీద వారికున్న మమకారం ఎంతో వారికి ఇచ్చే విలువ ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. అధికారులకు విలువలు దక్కనప్పుడు అధికారులు మండల స్థాయిలో ఉన్నా లేనట్టేనా అనే సాంకేతాలు వినిపిస్తున్నాయి. మరి వారిపై ఎలాంటి చర్యలకు పూనుకుంటారో వేచి చూడాలి.

- కునుకు కరువైతున్న గ్రామాలకు దిక్కెవరు..

రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక వల్ల ట్రాక్టర్ల చప్పుడుకు జప్తి సధగోడు, ఉప్పునుంతల గ్రామాలకు చెందిన ప్రజలు రాత్రి వేళల్లో కునుకు లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కట్టడి చేయాల్సిన మైనింగ్ శాఖ కనుమరుగయ్యింది. పోలీసు, రెవెన్యూ వ్యవస్థ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో పట్టించుకునే వారు ఎవరని ప్రజలు నిస్సాహస్థితిలో ఉన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలకు విలువిచ్చేనా..?

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్ టాక్స్ మైనింగ్ అధికారుల సమక్షంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచిత ఇసుకను సరఫరా చేయాలని దానికి గాను జీపీఎస్ విధానాన్ని అమలు చేసి పక్కాగా లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై ఆయా జిల్లాల ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలనే కఠినమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. దీనిపై జిల్లా యంత్రాంగం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

- కలెక్టర్, ఎస్పీ
- ఇసుక రీచ్ అన్నింటిని ఆన్‌లైన్ చేస్తాం
- ఇసుక రీచ్‌లలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామంలోని గల ఇసుక వాగును, పెద్దాపూర్ వాగును, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఇసుక రీచ్‌లను ఆన్‌లైన్ చేయనున్నట్లు, ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఎస్పీ జిల్లాస్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి ఉప్పునుంతల మండలంలోని మొల్గర ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక తవ్వకాలకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ఇసుక రీచ్‌ల వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులు విధుల్లో ఉంటారని వివరించారు. ఇసుక రీచ్ వద్దకు చేరుకునే వినియోగదారులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న కూపన్లను సమర్పిస్తే సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు కూపన్లను పరిశీలించిన తర్వాతే ఇసుక తవ్వకాలకు అనుమతి ఇస్తారని కలెక్టర్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టడంలో భాగంగా ఇసుకను ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకొనే సదుపాయాన్ని అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఎన్‌టీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు జరగాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు.ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, శాండ్ కమిటీ, ఇతర సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠినంగా తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇసుక లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ, ఇసుక రవాణా జరిగితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారి మీద అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద, గవర్నమెంట్ ప్రాపర్టీ తేఫ్ట్, గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి, వారి జేసీబీలను, ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. సాధారణ ప్రజల కు అందుబాటులో ఉండేలా ఇసుకను ఆన్‌లైన్ ద్వారా పొందే విధానాన్ని మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ చర్యల వల్ల ప్రజలకు అవినీతి రహితంగా, సరళంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, ఉప్పునుంతల తహ సిల్దార్ ప్రమీల, ఆర్ఐ సుజాత, రెవిన్యూ పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో సమీక్ష

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఆర్డీవోలు నీటి పారుదల, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల అధికారులు, తహసీల్దార్ అధికారులతో సాగునీటి ప్రాజెక్టుల, జాతీయ రహదారి నిర్మాణం, కొరకు భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగంగా జరగాలని, సాగునీటి ప్రాజెక్టులకు ఆటంకం లేకుండా సత్వరమే పూర్తి అయ్యేలా అధికారులు చర్య లు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తాడూరు, బిజినపల్లి, వెల్దండ, కల్వకుర్తి, తిమ్మాజీ పేట, ఊరుకొండ, వంగూరు మండలాల్లో సేకరిస్తున్న భూసేకరణపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇప్పటికే జిల్లాలో నిర్మాణ దశలో జరుగుతున్న ఎత్తిపో తల పథకాలకు కావలసిన భూసేకరణ పనులను పెండింగ్‌లో లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాలలో జాతీయ రహదారి కొరకు సేకరించాల్సిన భూమి వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి నిర్మాణం కొరకు సేకరించాల్సిన భూ సేకరణ పనులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ 29, 30 ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత వుందో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు భాగంగా ప్యాకేజీ 29, 30 నాకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్లు అందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాకేజ్ 29, 30లకు సంబంధించిన పనులు సర్వే స్టేజీలో పెండింగ్‌లో ఉండొద్దన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, మహబూ బ్‌నగర్ జిల్లా భీమా ప్రాజెక్ట్ భూ సేకరణ అధికారి మధుసూదన్ నాయక్, ఆర్డీవో, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల అధికారులున్నారు.

దళితుడిని పూజారీ చేశాడనే అక్కసుతోనే రంగరాజన్ పై దాడి

- కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు



నవతెలంగాణ-కొల్లాపూర్

చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడిపై మతోన్మాదుల దాడిని ఖండిద్దామని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు డిమాండ్ చేశారు. మంగళవారం కేవీపీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఓ దళితుడిని పూజారిని చేసి తన భుజాలపై ఎత్తుకొని కుల వివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకు ఆయనపై మతోన్మాదులు మూకదాడికి పాల్పడ్డారని కేవీపీఎస్ విమర్శించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రామ రాజ్య స్థాపన అనే సంస్థ ముసుగులో శుక్రవారం రంగరాజన్ ఇంటిపై మూకదాడికి పాల్పడ్డాడని, ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. రంగరాజన్ గతంలో ఓ దళితుడిని ఎత్తుకొని ఆధ్యాత్మిక గురువుగా తీర్చిదిద్ది అదే దేవాలయంలో అర్చకుడిగా నియమించాడని గుర్తు చేశారు. కుల అసమానతలు ఉండకూడదని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. దళితుడిని దేవాలయాలకి రప్పించడమే కాకుండా ఎత్తుకొని తిరిగి అర్చకుడిగా మారుస్తావా అంటూ గతంలోనే వారు ఆగ్రహానికి గురయ్యారని, ప్రస్తుతం రామరాజ్య స్థాపనలో దేశం కోసం ధర్మం కోసమని చెబుతూ దాడికి పాల్పడ్డారని చెప్పారు. సుమారు 30 మంది యువకులను చేరదీసి నెలకు పారితోషకం కొంత ఇస్తూ ఒక ముఠాను పెంచి పోషిస్తున్నాడని, ఆ ముఠా నిరంతరం భౌతిక దాడులకు పాల్పడుతుందని చెప్పారు. రంగరాజన్ కుటుంబంపై దాడి చేస్తున్నప్పుడు తన కుమారుడు అడ్డురావడంతో తనపై కూడా దాడికి పాల్పడ్డారని చెప్పారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో రంగరాజన్ నాపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన మేరకైనా ఆ దాడికి పాల్పడ్డ ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి మతోన్మాద గొడవల్ని ప్రేరేపించి రాష్ట్ర ప్రశాంత వాతావరణన్ని చెదరగొట్టాలని చేస్తే ఊరుకునేది లేదని పుట్టపోగు రాజు హెచ్చరించారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

అచ్చంపేట : చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడిపై రామరాజ్య వ్యవస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రఘువీరా రెడ్డి అనే వ్యక్తి 30 మంది రౌడీ మూకలతో భౌతిక దాడికి తెగబడడం అదేవిధంగా తీవ్రమైన పరుష పదజాలంతో దూషించడం చాలా దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని, ఈ చర్యను బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిమినేట్ శ్రీశైలం మంగళవారం తీవ్రంగా ఖండించారు. రంగరాజన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహా ధర్నా ఉంటుందని తెలిపారు. మళ్లీమళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దుండగులపై తీవ్రమైన చర్యలు తీసుకొని న్యాయపరంగా వలన శిక్షించాలని డిమాండ్ చేశారు.

2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొల్లాపూర్

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఆవాస్ సంగం 2025 సంవత్సర క్యాలెండర్‌ని కొల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ఎం.రమ్య నాగరాజు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి.సలీం మాట్లాడుతూ మహనీయుల పేరుతో ఈ క్యాలెండర్‌ని తీసుకొచ్చామని, భవిష్యత్తులో మహనీయుల స్ఫూర్తితో మైనారిటీల హక్కుల సాధనకై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వక్ఫ్ చట్టం 1995ను నిర్వీర్యం చేసి, ఖబ్రస్థాన్లను, దర్గాలను, మసీదు, అషుర్ ఖానాలను సులువుగా ఆక్రమించేందుకు అవకాశం కల్పించే విధంగా వక్ఫ్ చట్టానికి సవరణలు చేయాలని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. వక్ఫ్ భూములను అక్రమార్కులకు కట్టబెట్టేందుకు బీజేపీ పెడుతున్న సవరణను పార్లమెంటు తిరస్కరించాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సమస్యల పరిష్కారం పేరుతో బీజేపీ ఏకపక్షంగా వక్ఫ్ చట్టానికి తూట్లు పొడవటం అన్యాయమన్నారు.

దీనిని ప్రజలు, ప్రజాస్వామికవాదులు నిరసించాలని కోరారు. కార్యక్రమంలో ఆవాస్ సంగం జిల్లా నాయకులు ఎండి.మహమూద్ జాఫర్, గౌస్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివవర్మ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని కోడుపర్తి సబ్ స్టేషన్‌లో 3.15 ఎంవీఏ స్థానంలో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పెడుతున్నందున బుధవారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను పోతిరెడ్డిపల్లి, వెంకాయిపల్లి, బావాజీపల్లి, కొడుపర్తి, అప్పాజీపల్లి, రాంరేడ్డిపల్లి, బలంన్ పల్లి, పర్వతపల్లి, కుమ్మేర్ తండా, గ్రామాలలో నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ అధికారులకు ఈ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన రామలక్ష్మమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయన్ని అందించారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో మంగళవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో బూలీల సమేత వెంకటేశ్వర స్వామి కళ్యా ణం వేదమంత్రాలతో అశేష జనవాహిని ముంగిట వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి చుట్టుపక్కల గ్రామాలైన పెద్దకొత్తపల్లి, సాతాపూర్, చంద్రకల్, కల్వకోల్, వెన్నచర్ల, ముష్టిపల్లి, మరికల్ తదితర గ్రామాల నుంచే కాక కోడేరు మండలంలోని బాబాయిపల్లి, జనంపల్లి, పసుపుల, తీగలపల్లి తదితర గ్రామాల నుంచి కూడా కళ్యాణోత్సవానికి భక్తులు అధికంగా తరలివచ్చారు.

స్వామికి పవళింపు ఉయ్యాల వితరణ..

దేవుని తిరుమలాపూర్ గ్రామంలో జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా అతి దేవుడి తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గుజ్జరి కల్పన, కృష్ణరాజు దంపతులు తమ వంతు సహాయంగా వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పవళింపు కొరకు ఉయ్యాలను వితరణ చేసినట్లు, అలాగే గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వరమ్మ, బాలస్వామి దంపతులు ఇన్వెటేటర్‌ను వితరణ చేసినట్లు తెలిపారు.

కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఫాక్స్‌కాన్' కంపెనీతో కలిసి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ అర్హత ఉన్న అభ్యర్థులు హాజరు కావాలన్నారు. వయస్సు 18-30ఏళ్ల మధ్య ఉన్న అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. అదేవిధంగా జాబ్ మేళా వివరాలు: తేదీ :17 ఫిబ్రవరి 2025, సోమవారం సమయం : ఉదయం 10.30 గంటల నుంచి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉద్యోగార్థులు తమకు కావలసిన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చన్నారు.

దీనిలో వివిధ విభాగాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఉద్యోగార్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. ఇది ఒక శ్రేష్ఠమైన అవకాశం, మీరు మీ ప్రతిభను ప్రదర్శించి, మీకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. ఈ జాబ్ మేళా ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ఇక్కడ అభ్యర్థులు తమ బయోడేటాలను, సర్టిఫికేట్‌లు, ఇతర అవసరమైన పత్రాలను తీసుకురావాలాన్నారు. ఇందులో పాల్గొనేందుకు ముందు రిజిస్ట్రేషన్ అవసరం ఉంటుందన్నారు. అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి జాగ్రత్త పడాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్.ఉదయ కుమార్ కోరారు.

అభ్యర్థులు క్రింద చూపబడిన వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, గూగుల్ ఫారంను పూరించడానికి కింద ఇవ్వబడిన లింకును నొక్కండి. **https://forms.gle/cTLTv1sidpK8GrHs9.** లేదా క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయాలని కోరారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా పరిధిలో ఇసుకా సురులపై కఠినంగా వ్యవహ రించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తు న్నాయని తెలి పారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్స్ కింద (క్రిమినల్, పీడీయాక్టు) కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణ, నిరోధించేందుకు ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎవరై నా, ఎక్క డైన ఇసుకను అక్రమంగా తరలించిన, అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ప్రభు త్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసుల సూచనలకు విరుద్ధంగా ఎవరైన అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయి ంచేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైన తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

జాతరలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• డీఎస్పీ ఎన్. లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని లింగంపల్లి ఎల్లమ్మ జాతర సందర్భంగా డీఎస్పీ ఎన్ లింగయ్య మంగళవారం లింగంపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి వాహనాలను పార్కింగ్ ప్లేస్ లోనే పార్కింగ్ చేసేలా ఏర్పాటు చేయాలని అందుకు తగిన బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించాలని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించామని రూరల్ ఎస్ఐ రాముడు సూచించారు. మహిళలు, అమ్మాయిలు వేధింపులకు గురికాకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైన వేధింపులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

• సహకార భారతి చేనేత విభాగం

జాతీయ మాజీ కో కన్వీనర్ కెంచె శ్రీనివాస్

నవతెలంగాణ - నారాయణపేట

సహకార భారతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 13న జరుగు చేనేత కార్మికుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సహకార భారతి చేనేత విభాగం జాతీయ మాజీ కో కన్వీనర్ కెంచే శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కోటకొండ, పేరపల్ల లో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో సహకార భారతి చేనేత విభాగం జాతీయ మాజీ కో కన్వీనర్ కెంచె శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలని ప్రస్తుతం నడుస్తున్న త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ లో ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలు, ముగ్గురు సభ్యుల నుంచి ఇద్దరిని చేయడం, రూ. 2,200 నుంచి రూ. 1,800లు తగ్గించడం చూస్తుంటే ప్రభుత్వ విధానం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే సహకార భారతి రాష్ట్ర శాఖ తరుపున త్రిఫ్ట్ ఫండ్ ను గతంలో ఉన్నట్లు మూడు సంవత్సరములు ఉండాలని, ముగ్గురు సభ్యులకు ఉండాలని ఒక మొగ్గానికి రూ.4 వేలు కార్మికులు కట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి యంగలి రఘు రాములు, కొంగరి రాములు, సాకలి రామకృష్ణ, భోగం భాస్కర్, కెంచె నారాయణ, సాక బాలస్వామి, సాక ప్రవీణ్, సంగ రాములు, సంతోష్, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. నలుగురికి గాయాలు



నవ తెలంగాణ - ఊట్కూర్

రెండు బైకులు ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన మండల కేంద్రం సమీపంలోని మక్తల్ -నారాయణపేట ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్కూర్ లో పంపిణీ చేస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను తీసుకురావాలని మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామానికి చెందిన తొట్టి ఆంజనేయులు, తొట్టి రాజు తొట్టి నాగమ్మ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మండల కేంద్రమైన ఉట్కూర్ గ్రామ సమీపంలో నారాయణపేట - మక్తల్ రహదారి పై నారాయణపేట వైపు నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఉట్కూరు వైపు వెళ్తున్న రాజు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో నలుగురికి తీవ్ర గాయాలయాయని , గాయలైన వారిని వెంటనే 108 వాహనంలో నారాయణ పేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి తొట్టి ఆంజనేయులుకు మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మరో ఇద్దరికి గాయాలు మండల పరి ధిలోని పెద్ద పొర్ల గ్రామ గేట్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని, వారిని నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.ఇంకా పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా ఎల్లమ్మ, జములమ్మ జాతర

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలో ఎల్లమ్మ, జములమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు రేణుక, గీత , సుమిత్ర, పవిత్ర , జగదీష్‌గౌడ్, శంకర్‌గౌడ్ , రామచంద్రగౌడ్ , నరహరిగౌడ్ , భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వైర్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదిక ఆవరణలో ఎస్సీ కాలనీలో ఇండ్లపై ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ తొలగించాలని మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఇండ్లపై వేలాడుతున్న వైర్లు ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే విద్యుత్ వైర్ తొలగించాలని ఏఈకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, జీ. గోవర్ధనా, రామకృష్ణ కాలనీవాసులు తదితరుల పాల్గొన్నారు.

'పీఎం శ్రీ ' పై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ - నారాయణపేట

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళశారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ అధికారులతో మాట్లాడుతూ పీఎం శ్రీ కార్యక్రమంలో అమలు పరు స్తున్న పనులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి విడతగా 12 పాఠశాలలు రెండో విడతగా ఏడు పాఠశాలలు ఎంపికయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలలో కార్యక్రమం అమలు తీరుని జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజు ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీ ఎం శ్రీ లో వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. సంబంధిత పాఠశాలల ద్వారా ఈ కార్యక్ర మానికి సంబంధించి పూర్తి వివరాలను డాక్యుమెంట్ రూపంలో తయారు చేసి రాష్ట్రానికి పంపించే విధంగా చూడాలన్నారు. సోమవారం జరిగిన పదవ తరగతి సమీక్ష సమావేశంలో ఉపాధ్యాయుల పనితీరుపై ఆసహనం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో పదవ తరగతి పరీక్షలు జరగబోతున్నాయని, అందుకుగాను ప్రతి సబ్జెక్ట్ టీచర్ తమవంతుగా కృషి చేస్తూ ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారికి ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైతే తక్కువ ప్రోఫెర్మెంట్స్ ఉన్న పాఠశాలలో సంబంధిత విషయ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో గణిత భౌతిక శాస్త్రం లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని , వారికి అర్థం అయ్యే విధంగా ప్రణాళికలను తయారు చేసుకొని అందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఎక్కడైతే విషయ వారీగా వెనుకబడి ఉన్న ఉపాధ్యాయులను సమీక్ష చేయాలని అన్నారు. జిల్లాలోని సబ్జెక్ట్ ఫోరమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వాలని, అదేవిధంగా విద్యార్థులకు విషయాల వారీగా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారంలో నాణ్యత పాటించాలని విద్యార్థులకు మూడవ స్లిప్ టెస్ట్ అయిపోయిన వెంబడే మళ్లీ సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లాలోని అందరూ ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.గోవిందరాజులు ఎఫ్ ఏ ఓ చారి జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మరికల్ మండల లబ్ధిదారులకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు తహసీల్దార్ ఫైల్ పంపించిన ప్రతి లబ్ధిదారునికి సంతకం చేశానని సభ ముఖంగా తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదా రులకు మొత్తం 77 చెక్కులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము ఓటు అడిగి హక్కు మాకుందని, 10 సంవత్సరాలు అధికారం ఉన్న ప్రభుత్వం, పేదవారికి ఒక ఇల్లు ,ఒక రేషన్ కార్డు, కూడా ఇవ్వలేదన్నారు. ఏకదాటి రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల, రైతు భరోసా మా ప్రభుత్వం ఉద్దేశం 5 ,10 ఎకరాల లోపు ఉన్న రైతుకు వేస్తామని చెప్పలేదని, ఎవరైతే వ్యవసాయం చేసిన వారికే రైతు భరోసా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 200 యూనిట్లు 90 శాతం వరకు కరెంట్ బిల్లు మాఫీ అయిందని తెలిపారు. ఏ నియోజకవర్గంలో చేయని అభివృద్ధి నారాయణపేట నియోజకవర్గంలో పనిచేస్తున్నామని అన్నారు. రైతు రుణమాఫీ 22 లక్షల రైతులకు రుణమాఫీ చేయగలిగినామని అన్నారు. కొంత కష్టాలు ఉన్న ప్రతి పక్షాలు వేలెత్తి చూపియాల్సిన అవసరం లేదని అన్నారు. తమ ప్రభుత్వం నిరంతర ప్రక్రియ ప్రభుత్వమని ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి గా అమలు చేయటానికి సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేదని విమర్శించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, వంటి పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. మరికల్ పంచాయతీ సెక్రెటరీపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రజల కోసం పని చేయండి, ప్రజల కోసం పని చేయకపోతే మీరు కూడా మాకు అవసరం లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, తహసీల్దార్ అనిల్ కుమార్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, మరికల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ, మండల అధ్యక్షులు బీ. వీరన్న, ధన్వాడ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, విజయ రెడ్డి, తిమ్మారెడ్డి, పెంట మీది సత్తన్న, పీ. రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్నయ్య, జీ. గోవర్ధన్, గోరా కాజా, పెంట మీది సత్తన్న, సీమ గోపాల్, రాకొండ జయ సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి, మాధవార్ రఘుపతి రెడ్డి, ఇబ్రహీంపట్నం పాపిరెడ్డి, శీను, మున్నాస్వామి, సత్యనారాయణ, రాములు, రమేష్, మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



భూములు కోల్పోతున్న..

రైతులకు న్యాయం చేయాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - నారాయణపేట

భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం గిరిజనులతో సమావేశమయ్యారు. నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న నారాయణపేట జిల్లా దామరగిద్ద తంతా గిరిజనులకు చెందిన 50 కుటుంబాలు దాదాపు 100ఎకరాల భూములను కోల్పోతున్న గిరిజనులకు ప్రభుత్వం తరఫున ఎలాంటి నోటీసులు లేకుండా, గ్రామసభ నిర్వహించ కుండా అధికారులు గిరిజనుల భూములు సర్వే చేయడం సరైంది కాదని సీపీ(ఐ)ఎం బృందంగా ప్రాజెక్ట్ క్రింద సేకరిస్తున్న భూములను పరిశీలించారు. అనంతరం భూములు కోల్పోతున్న గిరిజనులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్ట్ మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తున్నందుకు సంతోషమన్నారు. అయితే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామన్న భరోసా కల్పించి గిరిజనుల అంగీకారంతో భూములు సేకరించాలని అన్నారు. భూములు కోల్పోతున్న గిరిజనులకు ఈ భూములు తప్పా వేరే ఎక్కడ భూములు లేవని ఈ భూములు పోయినచో వారికి జీవనాధారం లేదన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే గ్రామ సభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు సేకరించాలన్నారు. ఈ విషయమై స్థానిక శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు న్యాయం చేసి ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జోషి, అరుణ్, సాధు, మోహన్, మహేష్, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ నిత్యావసరం

• ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల



నవ తెలంగాణ - నారాయణపేట

సేఫర్ ఇంటర్నెట్ డే సందర్భంగా కలెక్టర్ సమావేశ మందిరం లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమం లో ట్రేని కలెక్టర్ గరిమ నరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ నెట్ అనేది మనలో నిత్యావసర భాగంగా మారిందన్నారు. సోషల్ మీడియా అనేది నెట్ ద్వారానే నడుస్తుందన్నారు. ప్రపంచం లో నెట్ సేవలు నిలిచిపోతే స్టాక్ మార్కెట్, సోషల్ మీడియా మరియు ఇతర సేవలకు ఆటంకం కల్గు తుందన్నారు. దీనికి తోడుగా సైబర్ నేరాలు కూడా జరిగే అవకాశం లేకపోలేదన్నారు. మీ సేవ కేంద్రాలలో సర్టిఫికెట్లకై ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవడం జరుగుతోందాన్ని అన్నారు. మొబైల్ చేతిలో ఉంటే చాలు అన్ని రకాల సేవలు మనకు అందుబాటులో ఉన్నట్లే అని అన్నారు. ఆర్థిక లావాదేవీలు, ఫుడ్ డెలివరీ, షాపింగ్, టికెట్ బుకింగ్, గేమింగ్, ఎంటర్టైన్మెంట్ ఇలా ప్రతి అవసరానికి యాప్లు ఉన్నాయి. ప్రతి మనిషి జీవితంలో గోప్యత ఎంతో ముఖ్యం. ఆన్ లైన్ విని యోగం పెరిగాక ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తున్న మాట. అందుకే ఆన్‌లైన్ ఖాతాకు యూజర్ నేమ్, పాస్వర్డ్ తప్పనిసరి. అయితే చాలా మంది యూజర్స్ సులువుగా గుర్తుంచుకునేందుకు పేరు, పుట్టిన తేదీ, అంకెలను పాస్వర్డ్ పెడుతుంటారని, దీంతో వాటిని బ్రేక్ చేయడం సైబర్ నేరగాళ్లకు మరింత సులువు. అందుకే పాస్వర్డ్ అక్షరాలు, అంకెలు, స్పెషల్ క్యారెక్టర్ల కలయికగా ఉండాలని , సైబర్ సెక్యూరిటీ సంస్థలు సూచిస్తున్నాయని, పాస్వర్డ్ బలంగా ఉంటేనే ఆన్‌లైన్ గోప్యతకు భంగం వాటిల్లదని చెబుతున్నారు. ఈ సమావేశం లో కలెక్టరేట్ ఏఓ జయసుధ, సీడీ సెక్షన్ సూపర్ ఇంటెండ్స్ ప్రసన్న, కళ్యాణి, ఈడీఎం విజయ్‌కూమార్, సిబ్బంది, మీ సేవ ఆపరేటర్స్, ఎన్ఐసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ



నవతెలంగాణ - నారాయణపేట

మార్చ్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచించారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కో ఆర్డినేషన్ మీటింగ్‌లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ మార్చ్ 8 శనివారం రోజున జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడునని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు 8న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా పోలీస్ అధికా రులకు రాజీ మార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్య లను పరిష్కారం చేయాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయా లని, ఈ అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్ లో మీకు తెలిసిన వాళ్లపై ఏమైన కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోన సమయం లోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని పోలీస్ అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఈ లోక్ అదాలత్‌లో త్వరగా క్లియర్ చేయా లని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్ , రూరల్, మాగనూరు, మ ద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ధన్వాడ, మక్తల్, కృష్ణ, నర్వ, మరికల్, ఎక్సైజ్ ఇతర స్టేషన్ లలో ఈ పెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నా యని, టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6,540 కేసులను టార్గెట్‌గా నిర్దేశించారు. తదుపరి ఎన్బిడబ్ల్యు కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్. లింగయ్య మాట్లాడుతూ మార్చ్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 80 నుంచి 95 శాతం వరకు రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి , సెక్రటరీ డీఎల్ఎస్ఏ వింధ్య నాయక్ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ జడ్జీ సయ్యద్ జకియా సుల్తానా, ఫర్హీన్ బేగం కోస్గి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మెనూ శ్రీ, సురేష్ కుమార్, ఆకుల బాలప్ప ముదిరాజ్, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల



నవ తెలంగాణ - ఊట్కూర్

రాబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలో 16 ఎంపీటీసీలకు సంబంధించిన ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు అంటించారు ఈ కార్యక్రమం ఎంపీడీవో ధనంజయ గౌడ్ మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ దేవత ఆలయంలో మంగళవారము స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు జాతరను సంతోషంతో జరుపుకోవాలని అన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

• మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి నర్సింహులు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహులు హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామ, మండల, జిల్లాలో కొంత మంది వ్యక్తులతో ఏర్పడే బృందం అని, బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూడవలసిన బాధ్యత ఈ కమిటీ బాధ్యత అన్నారు. ఈ కమిటీలు బాలల హక్కులను కాపాడడంలో, వారికీ ఎదురయ్యే సమస్యలు పరిష్కరించేందుకు పని చేస్తాయన్నారు. బాలలంతా బడికి వెళ్లేలా చూడడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడడం, బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలు ఎలాంటి పనులకు వెళ్లకుండా చూడడంతో పాటు బాలల ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తాయని అన్నారు. బాల్యం పిల్లల హక్కు అని, వారందరూ స్వేచ్ఛయుత వాతావరణంలో పెరగాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపుల నుంచి రక్షణకు చైతన్యం కావాలని అన్నారు. ఈ సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి మహేష్, స్కూల్ హెడ్ మాస్టర్ బుడ్డన్న , ఎంపీ ఫౌండేషన్ సభ్యుడు ప్రేమరాజు, అంగన్‌వాడీ టీచర్లు చంద్రలేఖ, ఉషా, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు .

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

• చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ నవీన్



నవతెలంగాణ - అలంపూర్

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ నవీన్ అన్నారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని 2వ అంగన్వాడీ సెంటర్‌లో విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అనేది ప్రతి నెల రెండో మంగళవారం నిర్వహించడం జరుగుతుందని, దేశంలో 24 గంటలు బాలల సంరక్షణ కొరకు 1098 సర్వీసెస్ అందుబాటులో ఉన్నాయని, 18 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలను పనిలో పెట్టుకున్న, 18 సంవత్సరాలు నిండా కుండా అమ్మాయిలకు బాల్యావివాహాలు చేసిన చట్టరీత్య నేరం అవుతుందని, వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలి పారు. అంగన్‌వాడీ టీచర్ ఎమేలమ్మ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు పోషణ్ అనేది చాలా అవసరమని, పోషకలు కలిగిన ఆహార పదార్థాలు అంగన్‌వాడీ సెంటర్లో అందుబాటులో ఉంటాయని, ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లల రక్షణ, చదువు, ఆడపిల్లల పై వివక్ష చూపరాదని అన్నారు. సెల్ ఫోన్ వల్ల అనార్థాలు, శారీరక ఎదుగుదలలో మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ అంగన్‌వాడీలు శాంతమ్మ, భారతీ, రూపప్రియా, సావిత్రి, పుష్పవతి ఆశావర్కర్లు, కానిస్టేబుల్‌యుగంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో..

ప్రభుత్వం నాన్చివేత ధోరణి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

30, 40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా సేవలందించి పదవీవిరమణ పొందిన పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో తెలంగాణా పెన్షనర్లు చాలా ఇబ్బందులకూ, మానసిక క్షోభకు గురవుతున్నారని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎండీ. ఇక్బాల్ పాషా, గద్వాల జిల్లా అధ్యక్షుడు ఎండీ. అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్ ఒక సంయుక్త ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ అయిన రోజే బెనిఫిట్స్ అన్నీ అందించి, సగౌరవంగా ఇంటిదగ్గర కు చేరుస్తామని ముఖ్యమంత్రులుగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి కేసిఆర్ దాకా అందరూ అట్టహాసంగా చేసిన వాగ్దానాలు కాలగర్భంలో కలిసిపోయాయని, రిటైర్మెంట్ అయ్యి అయిదేళ్లు గడుస్తున్నా పూర్తి బెనిఫిట్స్ అందని దైన్యం వెన్నాడు తున్నదని, అయిదు డీయే లు పెండింగ్లో ఉన్నాయని, పియార్సీ కాలమైపోయి ఏళ్లుగాడుస్తున్నా పట్టింపు లేదని, వృద్ధప్యంలో అనారోగ్య సమస్యలతో సతమతమైపోతూ అప్పులపాలై క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పథకంకోసం పడిగాపులు కాస్తున్నారని.. పెన్షనర్లు ఇంత క్షోభకు గురవుతున్నా తెలంగాణా ప్రజా ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దయకల్గడం లేదని, రైతుల సమస్య పరిష్కారం అయిన వెంటనే పెన్షనర్ల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానన్న తెలంగాణా ముఖ్యమంత్రి మరో మోసకారి ముఖ్యమంత్రిగా చరిత్రలో నమోదు కాకూడదనుకుంటే నిర్లక్షాన్ని వీడి వెంటనే పెన్షనర్ల దశబ్దాల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని.., ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పట్టడానికి ఎంతోకాలం పట్టదని హెచ్చరించారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక దీక్షా విరమణ

• నిమ్మరసం ఇచ్చి రిలే నిరహార దీక్షను రాజోలి తహసీల్దార్



నవ తెలంగాణ - అలంపూర్

రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా 20 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షను దీక్ష నిర్వాహకులు మంగళవారం తాత్కాలికంగా విరమించారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఇథనాల్ కంపెనీ ఏర్పార్టును రద్దు చేయి స్తానని స్పష్టమైన హామీ ఇవ్వడంతో దీక్షను విరమించినట్లు రైతులు తెలిపారు. రిలే నిరాహార దీక్షలను రాజోలి మండలం తహసీల్దార్ రామ్ మోహన్ రైతులకు నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రకాంత్, శాంతినగర్ సీఐ టాటాబాబు, రాజోలి మండలం ఎస్సై జగదీశ్వర్, రాజోలి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు దస్తగిరి, అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. దీక్షా కార్యక్రమానికి సహకరించిన ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు..

ఎంప్లాయిస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ శివకుమార్



నవతెలంగాణ - అలంపూర్

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా అలంపూర్ ఆస్పత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.శివకుమార్ నియమితులయ్యారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని రాష్ట్ర నాయకులు శివకుమార్ కు అందజేశారు. మంగళ వారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు శివకుమార్ తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీయుద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ శాంతి కుమార్ గౌడ్, యూనియన్ రాష్ట్ర నాయకులు బిక్షపతి, సుభాస్, రఫీ లకు శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధు లను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధు లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్నీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతిదశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా,పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహ రించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారం భం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్క రించి నవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా

ప్రకటిం చాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయ డానికి అతడితో పాటు ప్రతిపాదకుడు,మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపా దకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకో వాలని, ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశిం చారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి, పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి క్రమబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల భద్రతకు నేతన్న పొదుపు పథకం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం హాల్ లో మంగళవారం చేనేత , జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ నేతన్న పొదుపు పథకంపై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రతి నెల రూ. 2200 చొప్పున కడితే రూ.52,800 అవుతుందని, రెండేళ్ల తర్వాత రూ. 1,56,000 వస్తాయని వివరించారు. నేను, కలెక్టర్ బ్యాంక్ ల ద్వారా మాట్లాడి మహిళా కార్మికుకు రుణ సహాయం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గద్వాల చీరల బ్రాండ్ ను కాపాడాల్సిన బాధ్యత మీపై, నా పై ఉందని గుర్తు చేశారు. చేనేత కార్మికులు కూడా టెక్నాలజీ ద్వారా తమ కళా నైపుణ్యం పెంచుకోవాలని, అందుకు కావాల్సిన నా సహాయం ఎప్పుడూ ఉంతు ఒదన్నారు. ఈ వృత్తిలో 11 రకాల మంది కార్మికులు పని చేస్తే వారంలో ఒక చీర తయారవుతుందని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్మి కులు ముఖ్యంగా చేనేత మగ్గాలకు జీయో ట్యాగ్ తప్పనిసరి చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంబంధిత శాఖ అధికారులు, సంఘం నాయకులు ప్రత్యేక అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చేనేత కార్మికులు ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత , జౌళి శాఖ ఏడివోలు రాజేశ్వర్ రెడ్డి, ప్రియాంక, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మురళి, పావని గద్వాల చేనేత జరీ చీరలు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు అక్కల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మంత్రి సురేష్, కార్మిక సంఘం అధ్యక్షులు అక్కల శాంతారావు తదితరులు పాల్గొన్నారు.



బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవాలి

– డాక్టర్ రమేష్ నాయుడు

నవతెలంగాణ - గట్టు

నెలకు ఓ సారి బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పీ ఏఎన్ఎంలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ సీడీసీడీఆర్ కార్యక్రమంలో భాగంగా వివరించారు. ముఖ్యంగా బీపీ షుగర్ ఉన్నవాళ్లు ప్రతి ఒక్క నెలకొకసారి విధిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక గ్రామాలలో ఉన్న మినీ సెంటర్లో చెకప్ చేసుకోవాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు లేనివారు కార్డులను తీసుకోవాలని సూచించారు. గ్రామాలలోని ఏఎన్ఎంలు తోపాటు ఆశా వర్కర్లు కూడా బీపీ, షుగర్ చెక్ చేయాలని సూచించారు. ఆయనతో పాటు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు అధికా రు లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధ నలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందనీ, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లం ఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (PDPP) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (Mines and Minerals Act) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అని, ప్రభుత్వ అనుమ తులున్న వారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి , విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రజలు సమాచారం అందించాలని, డయల్ - లేదా సంబంధిత పోలీస్ వారికి సమా చారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమో దు చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ మరమ్మతులకు నిధుల మంజూరు

• ఏడీ నీలి గోవిందు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఏడీ నీలి గోవిందు ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న లైన్మెన్లు, ఏ ఈ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వేసవికాలం ప్రారంభమైత్ర సందర్భంగా రైతులకు గ్రామాలలోని విద్యుత్ సరఫరా అంతరాయం కలవకుండా చూడాలని అన్నారు. అంతే కాకుండా ఏమైనా పాత పూలు ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు ఉంటే వాటిని త్వరగా మరమ్మతులు చేయించాలన్నారు. గట్టు మండలానికి విద్యుత్ మరమ్మతులకు కోటి రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని సమస్యలను ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో లైన్మెన్లు, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు దీక్ష విరమించేదిలేదు

• ఒంటరి మహిళ ఆవేదన - 14 రోజులుగా కొనసాగుతున్న దీక్ష



నవతెలంగాణ - ఊరుకొండ

తమ స్వార్థం కోసం కొంతమంది తన భర్తను పావుగా వాడుకొని.. వ్యవసాయ భూమిని పట్టా చేసుకున్నారని.. తమకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా తన భర్తకు మద్యం తాపీ అక్రమంగా పట్టా చేసుకున్నారని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత తమ గ్రామంలో రచ్చకట్ట వద్ద గత 14రోజులుగా దీక్ష చేపడుతుంది. మంగళవారం ఊరుకొండ మండలం జగబోయిన్ పల్లి గ్రామా నికి చెందిన ఎలుగొండ కవిత తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలంటూ గ్రామంలోని రచ్చకట్ట వద్ద దీక్ష చేపట్టింది. గత ఆరు నెలల క్రితం తమ కుటుంబానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని.. జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కలమ్మ భర్త సుధాకర్ రెడ్డి మరియు తమకు పక్క గ్రామమైన తలకొండపల్లి మండలం మాదాయిపల్లి ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కవిత భర్తకు మాయమాటలు చెప్పి.. ఆయన పేరు మీద ఉన్న ఎకరం భూమిని ఏమాత్రం డబ్బులు ఇవ్వకుండా, మాదాయిపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య మాదిగకు పట్టజేయడం జరిగిందని.. ఇట్టి విషయం కృష్ణారెడ్డి భార్య అయిన కవితకు తెలియదని.. ఆమెకు తెలిసిన తర్వాత నా భర్తకు మందుతాపి అక్రమంగా నా భూమిని పట్టా చేసుకుంటారా అని సదరు వ్యక్తులను ప్రశ్నిస్తే వారు మరుసటి రోజు కవితకు చెందిన ఎకరం పత్తి చేను అర్ధరాత్రి ట్రాక్టర్ నాగల్లతో దున్నించారు. ఇదేమి న్యాయమని గ్రామస్తులు కవిత నుండి 12 లక్షల రూపాయలు బలవంతంగా తీసుకొని పెంటయ్య ద్వారా కృష్ణారెడ్డి కూతురు పేరు మీద చేయడం జరిగింది. పై డబ్బులలో న్యాయంగా వారికి ఎంత రావాలో అంత తీసుకొని మిగతా డబ్బులను తిరిగి తనకు ఇవ్వాలని జగబోయిన్ పల్లి గ్రామ నడిబొడ్డున గత మూడు రోజులుగా ఎలుగొండ కవిత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆమెకు సంఘీభావంగా పలువురు నాయకులు ధర్నా శిబిరాన్ని సందర్శించి.. ఆమెకు అండగా ఉంటామని సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ డబ్బులు ఇచ్చే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. దీక్ష శిబిరాన్ని సందర్శించినవారిలో కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లె జగన్, బీజేపీ నాయకులు తాడేం చిన్నా, రంగారెడ్డి జిల్లా దండోరా ఉపాధ్యక్షులు చంద్రకిరణ్, మిడ్జిల్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మంద భీమ్ రాజు, మహబూబ్ నగర్ దండోరా జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ, కేవీపీఎస్ ఊరుకొండ మండల కార్యదర్శి ముత్తిగారి రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవ తెలంగాణ - గట్టు

తహసీల్దార్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సలీముద్దీన్ శుభాకాంక్షలు తెలుపుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లాయూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, తప్పెట్లమోర్స్ శీను అన్నారు. అనంతరం తహసీల్దారుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ సలీముద్దీన్ కి శుభాకాంక్షలు తెలుపుతూ గట్టులో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు, రైతులు తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరగనివ్వకుండా సత్కారమే సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అధికారులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని, ఉన్నతాధికారులు వచ్చినప్పుడు పొరపాట్లు జరగనివ్వకుండా జాగ్రత్త పడాలని, ఆఫీసులో ప్రజలకు అధికారులు వచ్చినప్పుడు తాగడానికి మంచినీటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోని తప్పెట్లమోర్స్, రామంజి , జయన్న పాల్గొన్నారు.

కిరాణం షాప్‌లో చోరీ.. కేసు నమోదు

నవతెలంగాణ- తెలకపల్లి

కిరాణం షాప్ లో చోరీ చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన సూర్య కళ్యాణ్ గౌడ్ యొక్క కిరాణా షాప్ లో సోమవారం అర్ధ రాత్రి ఎవరో గుర్తులు వ్యక్తులు షాపు యొక్క తాళాలు విరగొట్టి గల్లా పెట్టేలో ఉన్న 35 వేల రూపాయలు తీసుకొని వెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు బాధితు డు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.